

ఖానాపూర్‌రూరల్ : తర్లపాడులో బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న నాయకులు



కడెం: మాసాయిపేటలో చీరలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ రాముగౌడ్

# పండుగలకు మరింత ప్రాధాన్యం

కడెం, అక్టోబర్ 7 : ప్రభుత్వం పండుగలకు మరింత ప్రాధాన్యత కల్పిస్తున్నదని, దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా మహిళలకు చీరెలు పంపిణీ చేస్తున్నదని ఆయా గ్రామాల సర్పంచ్‌లు పేర్కొన్నారు. శనివారం మాసాయిపేట, నర్సాపూర్‌కాలనీ, చిట్యాల్ గ్రామాల్లో బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచులు మెలుగూరి రాముగౌడ్, బాదేరావు, అర్క దివ్య మాట్లాడారు. ప్రభుత్వం పండుగల సందర్భంగా చీరెలను పంపిణీ చేస్తున్నదని పేర్కొన్నారు. ఆయా చోట్ల ఎంపీటీసీ మల్లేశ్, వార్డు సభ్యులు రాజేశ్వరి, నర్సయ్య, రవి, లక్ష్మయ్య, శంకర్, హసీనా, వీవోఏ గంగమణి, స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

**పెర్కపల్లెలో..**

దస్తురాబాద్, అక్టోబర్ 7 : పెర్కపల్లె గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి సర్పంచ్ అప్పని ప్రభాకర్ మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు బతుకమ్మ పండుగను సంబురంగా జరుపుకునేందుకే సీఎం కేసీఆర్ చీరెలు అందిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేశ్, ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ అప్పని రాజు, వీఏవోఏ, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



దస్తురాబాద్ : పెర్కపల్లెలో మహిళలకు బతుకమ్మ చీరెలను అందిస్తున్న సర్పంచ్ ప్రభాకర్

**తర్లపాడులో..**

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 7 : తర్లపాడు గ్రామంలో గ్రామస్తులకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. పెద్ది నర్సయ్య, రామిడి మహేశ్, పెద్ది మల్లేశ్, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు కృషి



భూత్కూర్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

దస్తురాబాద్, అక్టోబర్ 7 : దేవునిగూడెం, భూత్కూర్, ఎర్రగుంట, మున్యాల తండా గ్రామ పంచాయతీలో శనివారం వివిధ అభివృద్ధి పనులకు సర్పంచ్‌లు భూమి పూజ చేశారు. సర్పంచ్‌లు నాగవత్ సురేశ్ నాయక్, భూక్యా బిల్‌సింగ్, మారాజు సత్తన్న, ముష్కె అంజన్న, ఉప సర్పంచ్ వర్దెల్లి గోపాల్, పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ, శ్రీనివాస్, అనిల్, ఇబ్రహీం, బీఆర్‌ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు జయలక్ష్మి, గ్రామ బీఆర్ ఎస్ అధ్యక్షుడు పార్వతి లక్ష్మణ్, రైతు బంధు సమితి అధ్యక్షుడు తేలు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి

ఖానాపూర్, అక్టోబర్ 7 : ఈ నెల 8న హైదరాబాద్‌లోని నాగోల్‌లో నిర్వహించనున్న యూనిటీ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ యాదవ్స్ ఆర్గనైజేషన్ వార్షికోత్సవానికి జిల్లాలోని యాదవులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సంఘం నాయకుల కోరారు. శనివారం ఖానాపూర్‌లోని ప్రెస్ భవన్‌లో వేడుకల పోస్టర్లు ఆవిష్కరించారు. పట్టణ అధ్యక్షుడు దాసరి పోశన్న, నాయకులు మల్లేశ్, సత్యనారా యణ, శ్రీనివాస్, కృష్ణ మూర్తి, అశోక్, భీమన్న తదితరులు పాల్గొన్నారు.




పోస్టర్లు విడుదల చేస్తున్న యాదవ సంఘ నాయకులు

## యువత క్రీడల్లో ముందుండాలి



యువతకు క్రీడా సామగ్రిని అందజేస్తున్న సర్పంచ్, నాయకులు

దస్తురాబాద్, అక్టోబర్ 7 : యువత క్రీడల్లో ముందుండాలని అని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. మున్యాల తండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం ప్రభుత్వం అందజేసిన క్రీడా సామగ్రిని యువతకు ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలపై యువత ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. మున్యాల తండా సర్పంచ్ నాగవత్ సురేశ్ నాయక్, జడ్పీటీసీ సంతపూరి శారదాశ్రీనివాస్, ఎంపీటీసీ దుర్గం సునీతారాజలింగం, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

కడెం, అక్టోబర్ 7 : మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎంపీపీ అంథోని అలెగ్జాండర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న షాదీఖాన భవన నిర్మాణ పనులను శనివారం ఆయన ప్రారంభించారు. జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు రఫీక్‌హైమద్, ముస్లిం పెద్దలు మౌలాన రిజ్వాన్, ఎండీ అయాస్, మక్బూల్, షర్ఫొద్దీన్, హకీమ్, ముబారక్‌బిన్ మహ్మద్, గౌసొద్దీన్, కౌసర్, వసీ, అత్తు, కమర్, సయ్యద్, మక్సూద్, అన్వర్, కలీం, గయాస్, ముల్లా, స్థానిక నాయకులు సుద్దాల జగన్, మల్లేశ్, స్థానిక నాయకులు, తదితరులున్నారు.



పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ అలెగ్జాండర్

## పోలీసు ఉద్యోగాలు సాధించడం అభినందనీయం

ఖానాపూర్, అక్టోబర్ 7 : కానిస్టేబుల్ పరీక్షా ఫలితాల్లో ఖానాపూర్ మండలానికి చెందిన 18 మంది విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ పేర్కొన్నారు. శనివారం ఖానాపూర్‌లోని రక్ష డిఫెన్స్ అకాడమీ కార్యాలయంలో శిక్షకుడు రాకేశ్‌తో పాటు వారిని శాలువాతో సన్మానించారు. హిందూ ఉత్సవ సమితి నాయకులు వెంకటేశ్వర్లు, రాజశేఖర్, శ్యామ్, నివాస్, శ్రీనివాసకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఎస్‌ఏ-1 పరీక్షలు

దస్తురాబాద్, అక్టోబర్ 7 : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలల్లో ఎస్‌ఏ-1 పరీక్షలు కొనసాగుతున్నాయి. కేజీబీవీ పాఠశాలలో ఇంటర్ విద్యార్థులకు అర్ధవార్షిక(హఫ్ ఇయర్) పరీక్షలు నిర్వహించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి సాయం

కడెం, అక్టోబర్ 7 : చిట్యాల గ్రామానికి చెందిన అలిశెట్టి భాగ్యవ్వ నిరుపేదరాలు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నది. మానవ సేవే-మాధనసేవ ఫౌండేషన్ సభ్యులు రూ. 6210 సాయం చేశారు. శెట్‌పెల్లి మహేశ్ అనే గల్ఫ్ మిత్రుడు ఈ వాట్సాన్ గ్రూప్‌ను క్రియేట్ చేసి ప్రతి నెలా పేద కుటుంబాలకు తనవంతుగా రూ. 5 వేల సాయం చేస్తున్నారని మానవసేవే-మాధనసేవ అనే ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఏ పవన్, నవీన్, కే పవన్, రంజిత్, తదితరులున్నారు.

## ఉపాధ్యక్షుడిగా నియామకం

దస్తురాబాద్, అక్టోబర్ 7 : నిర్మల్ జిల్లా నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడిగా మున్యాల తండా గ్రామానికి చెందిన బాదవత్ ప్రేమ్ సింగ్‌ను నియమించినట్లు నేషనల్ ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్ రైట్స్ చీఫ్ పీటర్ నాయక్ లాకవత్ తెలిపారు



డీఎంకు వినతి పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

## ఉదయం పూట బస్సును ఏర్పాటు చేయాలి

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 7 : ఖానాపూర్ నుంచి హైదరాబాద్‌కు ప్రతి రోజూ ఉదయం 4 గంటలకు ప్రత్యేక బస్సును ఏర్పాటు చేయాలని అంబేద్కర్ సంఘం నాయకులు నిర్మల్ డీఎంకు వినతి పత్రం అందజేశారు. అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు రాసమల్ల అశోక్, బంజార హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బానవత్ గోవింద్ ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



మాట్లాడుతున్న ఎంఈవో మధుసూదన్

పెంబి, అక్టోబర్ 7 : ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించడంతో పాటు సకల సౌకర్యాలు కల్పిస్తున్నదని ఎంఈవో మధుసూదన్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పూర్ణచందర్ గౌడ్ ఆధ్వర్యంలో నీతి ఆయోగ్ కార్యక్రమంలో భాగంగా శిక్ష ఏక్ సంకల్ప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతి ఆయోగ్ దేశంలో 500 మండలాలను అస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రాం కింది ఎంపిక చేసిందన్నారు. నిర్మల్ నుంచి పెంబి మండలం ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు, మాజీ ఎంపీపీ సల్లా రామేశ్వర్ రెడ్డి, హెచ్‌ఎం రాంచందర్, ఉపసర్పంచ్ స్వప్నిల్ రెడ్డి పాల్గొన్నారు.

## వన్యప్రాణి సంరక్షణకు కృషి చేయాలి

కడెం, అక్టోబర్ 7: వన్యప్రాణి సంరక్షణకు కృషి చేయాలని కడెం అటవీ రేంజ్ అధికారులు పేర్కొన్నారు. వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా శనివారం అధికారులు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉడుంపూర్ రేంజ్ అధికారులు కల్పకుంటలో స్థానిక పాఠశాల విద్యార్థులను పక్షుల సందర్శనకు తీసుకెళ్లారు. కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, కడెం, ఉడుంపూర్ ఎఫ్‌ఆర్వోలు అనిత, శంకర్, డీఆర్వోలు సిద్ధార్థ, ప్రకాశ్, ఎన్‌ఎ స్‌ఎస్ ప్రోగాం అధికారి స్వామి, ఉపాధ్యాయులు, అటవీశాఖ ఎఫ్‌ఎస్వోలు, ఎఫ్‌బీవోలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న డీఆర్వో సిద్ధార్థ, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు